# బతుకమ్మ పండుగ సంబరాల్లో పాల్గొన్న- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బతుకమ్మ పండుగ సంబరాలలో పాల్గొన్న న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది ధర్మంగాంధ రాజు అనే దంపతులకు వందమంది పుత్రులు జన్మించి వారు మరణిస్తూ ఉండడం సంభవించింది ఇట్టి తరుణంలో ఆ మహారాజు ఆదిపరాశక్తి అమ్మవారిని వేడుకుంటూ ఉంటే ఆ వందమంది పుత్ర సంతానం తర్వాత ఆడపడుచు జన్మిస్తుంది. ఈ యొక్క ఆడపడుచు సురక్షితంగా నిండు నూరేళ్లు జీవించాలని ఆ యొక్క మహారాజు మునీశ్వరులను అందరినీ పిలిచి ఆశీర్వదించమని కోరగా మునీశ్వరులు అందరూ ఆ ఆడపడుచుని నువ్వు నిండు నూరేళ్లు బతుకమ్మ అని దీవించగా ఆ రోజు నుండి ఆమె యొక్క నామకరణ దినోత్సవంను బతుకమ్మ పండుగగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమాని విజయవంతం చేసిన మున్సిపల్ సిబ్బందికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పట్టణ ప్రజలకు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ కార్యాలయ సిబ్బంది , కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు మరియు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# అందాకారంలో హైవే రోడ్డు పట్టించుకునే నాధుడే లేడా?

**-: తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు. వాహనదారులు**

**-: కిలోమీటర్ మేరకు వెలగని విద్యుత్ దీపాలు**

**-: ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న టోల్ ట్యాక్స్ యజమాన్యం**

**(వాస్తవ తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి)**



ఫుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని 161. జాతీయ రహదారి అయినా అకోలా. నాందేడ్. కు వెళ్లే ప్రధాన రహదారి ఇట్టి రహదారిని మూడు సంవత్సరాల క్రితం ఫోర్ వే లైన్ నిర్మించారు, చౌటకూర్ మండల పరిధిలోని తాడ్దాన్ పల్లి చౌరస్తా వద్ద టోల్ ప్లాజా నిర్మించారు ,కానీ అట్టి టోల్ ప్లాజా యజమాన్యం ఇస్తాను సారంగా వాహనా దారుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడమే కాకుండా పలుమార్లు వాహనదారుల పై దాడి చేసిన సంఘటనలు ఎన్ని ఉన్నాయి, అయినప్పటికీ టోల్ ప్లాజా యజమాన్యం శివంపేట నుండి చౌటా కుర్ వరకు ఫోర్ వే లైన్ మధ్యలో ఉన్న డివైడర్లు సరిగ్గా లేకపోవడం అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ దీపాలు రాత్రి వేళల్లో వేల గకపోవడంతో హైవే రోడ్డుకు ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ,అంతేకా కుండా వాహదారులు రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ దీపాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇట్టి విషయాన్ని పలుమార్లు సమయత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పరిస్థితి ఇలాగే ఉంటే ప్రమాదాలు అధికంగా జరిగే ప్రమాదం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాహనా దారులు అంటున్నారు, ఇప్పటికైనా టోల్ ప్లాజా యజమానం స్పందించి వెంటనే రోడ్డుకు ఇరువైపులా ఉన్న విద్యుత్ దీపాలు వెలిగే విధంగా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు,




# ప్రకృతి నివాస్ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి అధ్వర్యంలో

**అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు**
**బతుకమ్మ సంబరాల్లో తమ బతుకమ్మలతో భారీ సంఖ్యలో హాజరైన కాలనీ మహిళలు**
**బతుకమ్మ గీతాలకు అనుగుణంగా బతుకమ్మ ఆడినా మహిళలు**





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి గుమ్మడిదల మున్సిపల్ పరిధి అన్నారం గ్రామంలోని ప్రకృతి నివాస్ లో వెల్లివిరిసిన సాంప్రదాయాలు....అలరించిన జానపద గీతాలు ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ..పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.. ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి ఆనందంలో పాలుపంచుకుంటున్నామని అయన తెలిపారు.ఆడపడుచులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు

# దేవి నవరాత్రి ఉత్సవాలు మీర్పేట్ హెచ్ బి కాలనీ లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న ఎంపీర్

**కప్రా మాండల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం దేవి నవరాత్రుల సందర్భంగా ఓం శక్తి యూత్ అసోసియేషన్ లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య, రాయిని ఉదయ్ కిరణ్,శ్రీనివాస్ ముదిరాజ్, కృష్ణానగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, గుప్తా, అంజయ్య, రాజేష్, మల్లికార్జున్, సురేష్ గౌడ్, హర్ష రెడ్డి, నిక్కీ గౌడ్, సాయి కృష్ణ, ప్రియతమ, జెమిని, తదితరులు పాల్గొన్నారు.





# సదాశివపేట హనుమాన్ నగర్అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు వేడుకలు







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్**సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం హనుమాన్ నగర్ కాలనీ కొత్త చెరువు ప్రాంగణంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ పూల సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బతుకమ్మ వేడుకలు ప్రతీ సంవత్సరం జరుపుకోవటం ఎంతో సంతోషంగా ఉందని పిల్లలు పెద్దలు ఆడపడుచులు కోలాటాల మధ్యన ఈ వేడుకలను ఎంతో సంతోషకరంగా హనుమాన్ నగర్ కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మెజారిటీ స్థానాలు గెలిచేలా బీజేపీ శ్రేణులు పనిచేయాలి.





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మెజారిటీ స్థానాలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకునేలా నాయకులు, కార్యకర్తలు పట్టుదల తో పని చేయాలని రాష్ట్ర సర్పంచ్ ల ఫోరమ్ మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ సూచించారు. మంగళవారం మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో బీజేపీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలం నుండి ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలు కైవసం చేసుకోవాలని గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త తమ వంతు కృషిగా ముందుకు రావాలని సమావేశంలో చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ , మాజీ సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి , భాషబోయిన చంద్రశేఖర్ ,అసెంబ్లీ కన్వినర్ సాయి బాబా ,మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి , సీనియర్ నాయకులు, పురం మహేష్,ప్రభాకర్ గౌడ్,కొల్తూరి నరేష్ గౌడ్, కుంట మహేష్ నర్సింలు ముదిరాజ్, ఆంజనేయులు,వేణుగోపాల్ రెడ్డి.ప్రభాకర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి సాయి కిరణ్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు సాదు సత్యనారాయణ, కిరణ్ కుమార్, చాకలి మల్లేష్, చర్లపల్లి రాజేష్ గౌడ్, మండల కార్యదర్శులు నర్సుగారి కృష్ణ, శ్రీకాంత్ యాదవ్,కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, ఎర్రోళ్ల కృష్ణ,నాయకులు కుమ్మరి నాగరాజు, ప్రణయ్, గిరీష్,నాయకులు శ్రీశైలం, వర్గంటి మురళి,ప్రశాంత్, బిక్షపతి,ఆంజనేయులు యాదవ్,ఆంజనేయులు ముదిరాజ్,తలారి రమేష్,ఏమా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలలో ఆలయ అభివృద్ధి ప్రముఖులకు సన్మానం

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ దేవీ నవరాత్రులు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గాదేవి దేవాలయంలో ఘన సన్మానించారు.పవిత్రమైన దేవీ నవరాత్రులు సందర్భంగా, ముఖ్యంగా ఈ శుభప్రదమైన






దుర్గాష్టమి రోజున, దమ్మాయిగూడలోని శివానందపురి కాలనీలో ఉన్న శ్రీ దుర్గా దేవి దేవాలయంలో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా, ఆలయ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమైన వ్యక్తులను మరియు ప్రముఖులను ఆలయ కమిటీ వారు సన్మానించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు.అనంతరం, అధిక సంఖ్యలో వచ్చిన భక్తులందరికీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మరియు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కిష్టారెడ్డి పేట్ విద్యుత్తు సబ్ స్టేషన్ లో ఆయుధ పూజ





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్** విద్యుత్తుశాఖ కార్యాలయాలలో ప్రతీ యేటా ఆయుధ పూజా కార్యక్రమాలు నిర్వహించడం సర్వసాధారణం. అందులో భాగంగానే అమీన్ పూర్ మున్సిపాలిటీ లోని కిష్టారెడ్డి పేట్ విద్యుత్తు కార్యాలయంలో ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు మంగళవారం ఆయుధ పూజ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయక ఇంజనీరు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఆయుధపూజను ప్రారంభించారు.మున్సిపాలిటీ లో విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా ఉండా లని వేడుకున్నారు.ఇట్టి కార్యక్రమానికి విద్యుత్తుశాఖ సబ్ ఇంజనీర్, ఏ ఈ లు, పాల్గొన్నారు.

# దసరా కానుకగా దుస్తువుల పంపిణీ

**- దసరా పండుగ సందర్భంగా ఆశా వర్కర్లకు,పూజారులకు దుస్తులు పంపిణీ చేసిన మాదిరి ప్రిథ్వీరాజ్**





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**పటాన్చెరు డివిజన్ పరిధిలో నిత్యం ప్రజలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు, నిత్యం సేవలందిస్తున్న పూజారులకు దసరా పండుగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎమ్ డిఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి ప్రిథ్వీరాజ్ . ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ “గర్భిణీ స్త్రీల పౌష్టికాహార లోపం లేకుండా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను ఆశా వర్కర్లు నిత్యం చేరవేస్తున్నారు. అదే విధంగా పూజారులు తమ కుటుంబంతో కలసి దేవుడి సేవలో జీవితాన్ని అంకితం చేస్తున్నారవీరందరికీ దసరా పండుగ కనుక గా కొత్త దుస్తులు అందజేయడం ఆనందంగా ఉంది” అని ప్రిథ్వీరాజ్ ఈ సందర్భంగా తెలిపారు

# పాలట లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తెలంగాణ లో ఎంతో పవిత్రంగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ వేడుకలు మనోహరాబాద్, మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో భాగంగా మనోహరాబాద్ మండలం పాలాట గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మ లు పేర్చి,గంగమ్మ కు గౌరమ్మ ను సమర్పణకు చిన్నా పెద్ద తేడా లేకుండా ఆడపడుచులు బతుకమ్మ అడిపాడి బతుకమ్మ లను గంగమ్మ చెంతకు చేర్చారు.అదేవిదంగా కొనాయిపల్లి,దండుపల్లి గ్రామలలో సైతం బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలలో డిజే,చప్పుల్ల నడుమ మహిళలు బతుకమ్మ అడిపాడారు.ఈ వేడుకలలో నాయకులు పల్లపు రమేష్, యాదగిరి గౌడ్ మరియు భారీ సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు,యువతులు, చిన్నారులు పాల్గొన్నారు.

# బైకుపై రింగ్ రోడ్డు మీదకు

**- కారును ఢీ కొట్టి ఒకరి మృతి**



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ**
మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డు మీద ద్విచక్ర వాహనాలకు అనుమతి లేదు. భారీ వాహనాలు, కార్లు ఈ రోడ్డుమీద అత్యంత వేగంగా వెళు తుంటాయి. టోల్ గేట్ సిబ్బంది వారిస్తున్నప్పటికీ ఒక వ్యక్తి బైకు మీద రాంగ్ రూటులో వెళ్లి మృత్యువాత పడ్డాడు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం గొల్లపల్లి కి చెందిన కృష్ణ (52) దుండిగల్ వద్ద రాంగ్ రూటులో ద్విచక్ర వాహనంపై ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కాడు. టోల్ గేట్ సిబ్బంది అడ్డుకున్నప్పటికీ ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి వేగంగా రాంగ్ రూటులో మేడ్చల్ వైపు వెళ్లాడు. మేడ్చల్ షామీర్పేట వైపు వెళుతుండగా ఒక కారును ఢీకొట్టాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

